క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని సంభానినగర్, కొత్తూరు 11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఖమ్మం టౌన్–2 ఏడీఈ రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు నంబర్ 10 ఎంఎస్ఆర్‌కే, విశ్వనాథం డీటీఆర్ ప్రాంతం, సీతారామ్‌నగర్ 1, 2, 3, 4 ఏరియా, ముస్తాఫానగర్ లుంబిని స్కూల్, పోలీస్ క్వార్టర్స్, రోడ్డు నంబర్–10 మెయిన్ రోడ్డు, 8, 7, 5, 3, 2, 1 లైన్లు, జెమినీ వాటర్ ప్లాంట్ ఏరియా, క్రిష్ణానగర్, పెరిక మొగ్గుల కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

అయ్యప్ప భక్తులకు విరాళం



విరాళం అందజేస్తున్నరాజా

రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్లలో అయ్యప్పమాలధారులకు పూజల నిమిత్తం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాట్టపల్లిరాజా రూ.10 వేలను గురువారం విరాళంగా అందించారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదానం

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ సభ్యులు నాగబండి కృష్ణమూర్తి ఆర్థిక సాయంతో భోజన ప్యాకెట్లను అందించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు క్రిష్ణారెడ్డి, హనుమంతరావు, డాక్టర్ డీపీసీ రావు, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, అవొపా కృష్ణమూర్తి, సుదర్శనరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	టైగర్–3
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	సప్త సాగరాలు దాటి
ఆదిత్య	మా ఊరి పొలిమేర 2
శ్రీనివాస	జిగర్‌తండా డబుల్ ఎక్స్
సుందర్	స్పార్క్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	36	బచ్చలికూర	3
వంకాయ	36		10
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	40	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	46	తోటకూర	3
దొండ	30		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	50		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	3
క్యాబేజీ	24		10
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
ఉల్లిగడ్డ	70	పుదీన	1
క్యారెట్	56		20
క్యాప్సికం	50	-ఖమ్మం వ్యవసాయం	

ఎక్కడ ఉన్నా.. రండి!



దూర ప్రాంతాల్లో ఉన్న వారి ఓట్ల కోసం వేట..!

- ఇప్పటికే ఓటర్ల వివరాలు సేకరణ
- ఖర్చులు భరిస్తాం.. రమ్మని వినతి

ఖమ్మంఅర్బన్: నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉండి.. ఉద్యోగ, వ్యాపారాలు, ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారి ఓట్లు రాబట్టేందుకు ప్రధాన పార్టీల నాయకులు వేట ప్రారంభించారు. అలాగే, ఖమ్మం నగరంలో నివాసమంటూ ఇతర చోట ఓటు హక్కు ఉన్న వారిని స్వస్థలాలకు రప్పించేందుకు అక్కడి నేతలు యత్నిస్తున్నారు. ఇప్పటికే చదువులు, ఉద్యోగం, వ్యాపారపరంగా ఇతర చోట్ల ఉన్న వారి వివరాలను నాయకులు సేకరించారు. పోలింగ్ రోజున వచ్చి, వెళ్లేందుకు అయ్యే ఖర్చులు చెల్లిస్తామని వారి బంధువులతో రాయబారాలు సాగిస్తున్నారు. కచ్చితంగా తమకే ఓటు వేస్తారని అనుకుంటే రూ.5వేలు, రూ.6వేలు ఖర్చయినా పర్వాలేదని అని చెబుతున్నట్లు సమాచారం. పోటాపోటీ సాగుతున్న ఎన్నికల్లో ప్రతీ ఓటు చాలా కీలకమే కావడంతో ముందుస్తుగా బస్సులు, రైళ్లలో టికెట్లు సైతం బుక్ చేయిస్తున్నట్లు తెలిసింది. అలాగే, ఒకేప్రాంతంలో నివసిస్తున్న ఐదారుగురు కారులో వచ్చేందుకు సిద్ధపడితే ఇంధనం ఖర్చు భరిస్తామని చెప్పినట్లు సమాచారం. కాగా, ఖమ్మంలో ఓటు హక్కు కలిగి హైదరాబాద్, బెంగళూరు తదితర చోట్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న వారు వేల సంఖ్యలో ఉంటారని అంచనా.

ఖమ్మం వాసులే చాలా మంది..

ఇంజనీరింగ్, ఇతరత్రా చదువులే కాక వ్యాపారం, ఉద్యోగాలు చేస్తూ ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఖమ్మం నియోజకవర్గ ఓటర్లు సుమారు 20 వేల పైగానే ఉన్నట్లు తెలిసింది. వీరే కాక ఇతర దేశాల్లో స్థిరపడిన వారు వేల సంఖ్యలో ఉంటారు. ఇతర దేశాల్లో ఉంటూ, ఇక్కడ ఓటు హక్కు కలిగిన వారు 10 వేల మందికి పైగా ఉంటారని సమాచారం. ఇతర దేశాల్లో ఉన్న వారు కాకున్నా వేరే రాష్ట్రాలు, పట్టణాల్లో ఉన్న వారినైనా పోలింగ్ నాటికి ఖమ్మం రప్పించేందుకు నాయకులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు.

పదిస్థానాల్లో బీఆర్ఎస్‌దే గెలుపు



ఖమ్మంమయూరిసెంటర్: ప్రచారం నిర్వహిస్తున్న పువ్వాడ, నాయకులు



ఖమ్మంఅర్బన్: మేనిఫెస్టో పత్రాలు అందజేస్తున్న వసంతలక్ష్మి

- రోడ్డుషోలో హోంమంత్రి మహమూద్ అలి
- కాంగ్రెస్‌కు పవర్ ఇస్తే పవర్‌కట్ : పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్: ముస్లిం మైనార్టీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అద్భుతంగా పనిచేశారని, జిల్లాలో అన్ని స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. ఖమ్మంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ నగరంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, పువ్వాడతో కలిసి ప్రచారం చేశారు. యువత భారీ బైక్ ర్యాలీతో రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... ఖమ్మం నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసిన పువ్వాడ అజయ్‌కుమార్‌కు వెన్నుదన్నుగా నిలిచి, అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు.

అదేవిధంగా 50, 55వ డివిజన్‌లలో కార్పొరేటర్లు రాపర్తి శరత్, మోతారపు శ్రావణిల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో పువ్వాడ మాట్లాడారు. 58వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఏఎంసీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, దోరేపల్లి రవికుమార్, పొన్నం వెంకటేశ్వర్లు, పాల నాగేశ్వరరావు, నల్లమోతు వేంకటేశ్వరరావు, పోటు సత్యనారాయణ, బత్తుల మురళీ, పారుపల్లి రాము, కొనకంచి యుగంధర్, వేగినాటి మధు, సాహు, ఆరెంపుల వీరభద్రం ఉన్నారు.

మట్టి దోచుకున్నాననడం సిగ్గుచేటు..

రఘునాథపాలెం: కాంగ్రెస్ కు పవర్ ఇస్తే మనకు పవర్ కట్ అవుతుందని, గతంలో జరిగిన అనుభవాలు ప్రజలు గమనించాలని పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. మండలంలోని శివాయిగూడెం, కేటీఆర్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు. రూ. 200 పెన్షన్ కూడా ఇవ్వలేని కాంగ్రెస్ ఆరుగ్యారంటీలు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. తనకు మట్టి దోచుకోవాల్సిన అవసరం లేదని, నేషనల్ హైవే కోసం మట్టి తరలిస్తుంటే తాను దోచేస్తున్నట్లు ఆయన విమర్శించడం గర్హనీయమన్నారు. సర్పంచ్ చెరుకూరి ప్రదీప్, నాయకులు మద్దినేని వెంకటరమణ, కుందే సాహెబ్, పాల్గొన్నారు.

పువ్వాడ సతీమణి ప్రచారం..

ఖమ్మంఅర్బన్: నగరంలోని 12వ డివిజన్‌లో పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ సతీమణి వసంతలక్ష్మి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ లక్ష్మినాగేశ్వరరావు పాల్గొన్నారు.

కుటుంబసభ్యులుగా భావించి సేవ చేశా..



ప్రచారంలో మాట్లాడుతున్న ఉపేందర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ మధు, సంభాని



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

- బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం: తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి తండాల అభివృద్ధికి కృషి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మేడిదపల్లి, కుక్కలతండా, మేకలతండా, గోల్‌తండా. జింకలగూడెం, గోపాయిగూడెం గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఈ ప్రాంత ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉన్నానని, ఈ ప్రాంత ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించి సేవ చేశానన్నారు. ఈ ప్రాంత బిడ్డనైన తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్సీ తాత మధుసూధన్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో చనిపోయిన బాధిత కుటుంబాలకు రూ.10 వేల ఇచ్చే ఏకైక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అని అన్నారు. వేల కోట్లు ఉన్న వాళ్లు కూడా వ్యక్తిగత సహాయం చేసే గుణం ఉండదని కానీ కందాళ మాత్రం తను సంపాదించుకున్న దాంట్లోనే పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవటానికి పేద ప్రజల మంచికి, చెడుకి తోడుగా ఉండి మీ అందరి మనస్సులను దోచుకున్న వ్యక్తి అని అన్నారు. ఎక్కడి నుండో మాయ మాటలతో వస్తున్న వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు అందుబాటులో ఉండే కందాళను గెలిపించుకోవాలని, మరోసారి కేసిఆర్‌ని ముఖ్యమంత్రిని చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాషబోయిన వీరన్న, నాయకులు బండ్ల విజయసురేష్, హైమావతి, రంగా, రామ్మోహన్‌రెడ్డి, తమిర వెంకటరెడ్డి, చావా వేణు, దేవరం దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కందాళకు ఘన స్వాగతం

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మరోమారు ఆశీర్వదిస్తే పాలేరు ను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. స్థానికుడు గెలిపిస్తే అందుబాటులో ఉంటానని అన్నారు. ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంత నాయకులు పాల్గొన్నారు

అభ్యర్థులు నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఆర్ఓ రాజేశ్వరి

ఖమ్మం రూరల్: పాలేరు అసెంబ్లీ పరిధిలో బరిలో ఉన్న అభ్యర్థులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.రాజేశ్వరి సూచించారు. ఎన్నికల కార్యాలయంలో గురువారం అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నికల వ్యయం రూ. 40 లక్షలకు లోబడి ఖర్చు చేయాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు చేసిన వ్యయాలకు సంబంధించిన ఖాతా బుక్ పార్ట్ ఏ, బీ, సీలో నమోదు చేసి 17, 22, 27 తేదీల్లో తప్పని సరిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అందించాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి.వీ.రామకృష్ణ, తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి



తనిఖీ చేస్తున్న అధికారి వేణుమనోహర్

నేలకొండపల్లి: ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి పి.వేణుమనోహర్ ఆదేశించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును గురువారం ఆయన సందర్శించారు. వాహన తనిఖీ రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రచార వాహనాల అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...వాహన తనిఖీలలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఎంతటి వారైనా సరే చెక్‌పోస్టు వద్ద తనిఖీలకు సహకరించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిజాయితీ పరులకే పట్టం కట్టండి

ఖమ్మంరూరల్: ఈనెల 30న జరిగే పాలేరు అసెంబ్లీ ఎన్నికల్లో నిజాయితీపరులకే పట్టం కట్టాలని ఆంధ్రప్రదేశ్ సీపీఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ పి.మధు అన్నారు. పాలేరు సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని ఏదులాపురం గ్రామంలో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ పాలేరులో ఎర్ర జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, మండల ఇన్‌చార్జ్ ఉరడీ సుదర్శన్ రెడ్డి, మోహన్ రావు, తోట పెద్ద వెంకటరెడ్డి, దుండిగల నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ఖమ్మంఅర్బన్: హామీలు ఇచ్చి మాయమాటలతో మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ నాయకుడు, డీసీసీబీ డైరెక్టర్, జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లిలో యాదవ సంఘం, కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేంధర్, చింతల ఉపేందర్, పొదిలి పెద్ద పాపారావు, పల్లెబోయిన చంద్రం, బమ్మిడి శ్రీనివాస్, పొదిలి భిక్షం, చిలకల ధనంజయ్, మాధవ్ రావు, పోతుల భూపతి, సమీరా రుప్పిని పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దేవ్‌సింగ్

కామేపల్లి: కామేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రుక్కితండ గ్రామానికి చెందిన బానోత్ దేవ్ సింగ్‌ను నియమిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ సెక్రటరీ రమేష్‌బాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవ్‌సింగ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం,పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కార్యకర్తలను కాపాడుకుంటా..
- కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి



ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న పొంగులేటి కుమార్తె సప్నిరెడ్డి

ఖమ్మం రూరల్: రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టించిన అక్రమ కేసులను ఎత్తేసి వారిని కంటికి రెప్పలా చూసుకుంటామని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని కైకొండాయిగూడెం 1 డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్‌తోపాటు 1,000కి పైగా కుటుంబాలు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వీరికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ... పాలేరు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ తనకు చెబుతున్న ఒకే ఒక్క మాట తమపై ఇష్టానుసారంగా అక్రమ కేసులు బనాయించినట్లుగా తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి, బాలసాని లక్ష్మినారాయణ, యకులు కన్నేటి వెంకన్న, బైరు హరినాథ్ బాబు, మద్ది వీరారెడ్డి, బోడ వీరన్న, నాయకులు నాగాటి రాజు, భూక్యా ఉపేందర్, శీలం వెంకన్న, సిహెచ్.వీరస్వామి, అక్కిరామయ్య పందుల శివరామయ్య , నాగయ్య , ఎల్ వెంకన్న, సంపేట ఉపేందర్, గిరి, గంగావత్, శ్రీనివాస్, షేక్ సబిక్, బి.అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి కుమార్తె ప్రచారం..

నేలకొండపల్లి: పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కుమార్తె సప్నిరెడ్డి మండలంలో ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లోకి సొసైటీ చైర్మన్..

మండలంలోని చెన్నారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వందనం నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి సమక్షంలో చేరిక

తిరుమలాయపాలెం: మండలంలోని రఘునాథపాలెం సర్పంచ్ నీరుడు భాగ్యమ్మ లచ్చినర్సు మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. నాయకులు మండడి ఇబ్రాయిల్, సుడిగాలి కిషన్ రావు, ఉన్నం రాజశేఖర్, కొండ్రు మహేష్, వేముల ఉపేందర్, మోహన్, పప్పుల నాగేశ్వరరావు, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికీ ప్రజాభీష్టం మేరకే నడుచుకుంటున్నా..

- కాంగ్రెస్ ఇల్లెందు అభ్యర్థి కోరం కనకయ్య



కామేపల్లి : పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కనకయ్య, నాయకులు

ఇల్లెందురూరల్: దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలతోనే కలిసి ఉంటూ ప్రజాభీష్టం మేరకు నడుచుకుంటున్నానని ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ఇల్లెందు మండలంలోని పలుగ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తాను కొనసాగిన సమయాన అనేక అభివృద్ధి పనులు చేశానని గుర్తుచేశారు. అయితే, ఈ ప్రాంతానికి గోదవారి జలాలు తరలిస్తామని నమ్మించిన సీఎం కేసీఆర్ రోళ్లపాడులో సీతారామ ప్రాజెక్టు నిర్మాణాన్ని శంకుస్థాపనకే పరిమితం చేసిందని ఆరోపించారు. ఈసారి తనను గెలిపిస్తే కొమరారం మండలాన్ని సాధించడమే కాక కాంగ్రెస్ గ్యారంటీల ద్వారా ప్రతీ కుటుంబానికి మేలు జరిగేలా కృషిచేస్తానని తెలిపారు. ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, కాంగ్రెస్, వైఎస్సార్‌టీపీ నాయకులు బానోత్ సుజాత, యదల్లపల్లి అనసూర్య, బానోత్ రోజా, శారద, పులి సైదులు, మండల రాము, పూనెం సురేందర్, మూతి కృష్ణ, కిన్నెర నర్సయ్య, తాటి రాంబాబు పాల్గొన్నారు. కాగా, రోడ్డు షో మధ్యలో కనకయ్య కాలి గాయం తిరగబెట్టడంతో చికిత్స కోసం వెళ్లిపోగా, సర్వేతండా వద్ద వేచి ఉన్న స్థానికులు వాహనంపై ఆయన ఫొటోకు పూలు చల్లి అభిమానం చాటుకున్నారు.

సైనికుల్లా పని చేయాలి

ఇల్లెందు/కామేపల్లి/గార్ల: కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్య విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ నాయకుడు మువ్వా విజయబాబు పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ వద్ద ఎన్నికల కార్యాలయాన్ని కోరం కనకయ్య, నాయకుడు గోపాల్‌రెడ్డితో కలిసి ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నందున కార్యకర్తలు కొద్దిరోజులు కష్టపడితే విజయం సులువవుతుందని తెలిపారు. అనంతరం కనకయ్య మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ మారి తప్పు చేసిన తనను క్షమించాలని కార్యకర్తలను కోరారు. ఇకనుంచి పార్టీ మారే ప్రసక్తి లేదని, కార్యకర్తలను కాపాడుకుంటానని తెలిపారు. తొలుత దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నాయకులు గింజల నరసింహారెడ్డి, మేకల మల్లిబాబుయాదవ్, మద్దినేని రమేష్‌బాబు, దమ్మలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇక ఇల్లెందులో పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన కనకయ్యను గెలిపించాలని ప్రచారం చేశారు. కాగా, అధిష్టానం సూచన మేరకు నామినేషన్ ఉపసంహరించుకున్న తాను పార్టీ అభ్యర్థి కనకయ్య విజయానికి కృషి చేస్తానని గార్ల మండలం సీతంపేట ఎంపీటీసీ నాగమణి వెల్లడించారు.

సదస్సును జయప్రదం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న ఖమ్మంలోని ఒయాసిస్ ఫంక్షన్‌హాల్‌లో 'అసెంబ్లీ ఎన్నికలు–మన కర్తవ్యాలు' అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఐ నాయకులు డాక్టర్ ఎంఎఫ్.గోపీనాథ్ తెలిపారు. కెమిస్ట్ భవన్‌లో గురువారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జి.హరగోపాల్, జర్నలిస్ట్ పాశం యాదగిరి వక్తలుగా హాజరయ్యే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. టీపీజేఏసీ కన్వీనర్ దేవిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశంలో పాల్గొన్న నాయకులు

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

తిరుమలాయపాలెం: నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసి వారి జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్‌ను ఈ ఎన్నికల్లో ఇంటికి పంపాలని, కేసీఆర్ గద్దె దిగితేనే ఉద్యోగాలు వస్తాయని ఉస్మానియా విద్యార్థి జేఏసీ, మాదిగ ఫోరం నాయకులు తప్పెట్ల ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం తిరుమలాయపాలెంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణలో అన్ని ఉద్యోగాలు కేసీఆర్ కుటుంబమే పొందుతూ నిరుద్యోగులను బిచ్చగాళ్లుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని, ఉస్మానియా, కాకతీయ ఇతర యూనివర్సిటీలను పట్టించుకోవడం లేదన్నారు. నిరుద్యోగుల భవితవ్యంతో ముడిపడి ఉన్న టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ అంశంలో నిరుద్యోగుల పొట్ట కొట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని, పాలేరులో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మద్దతు ఇచ్చి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, అశోక్, తురక వేణు , చింతల వెంకన్న, దినేష్ పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: మోదీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ ఖమ్మం కార్యాలయంలో జరిగిన రూరల్ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ మతం పేరుతో ప్రజల మధ్య విభజన తెచ్చి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తుందన్నారు. సీపీఐ ఉమ్మడి అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పుచ్చకాయల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి దండి సురేష్, కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎండీ.మౌలానా, అజ్మీర రామ్మూర్తి, శంకరయ్య పాల్గొన్నారు.